# పిచ్చి కుదిరింది

-ఆదూర్తి బాల

టీవీలో తన అభిమాన కార్యక్రమాన్ని వీక్షిస్తూ ఫోను కొడుతున్నాడు సుబ్బారావు. తన మిత్రుడి జన్మదిన శుభాకాంక్షలని టీవీ ద్వారా అందించాలని సుబ్బారావు ఆశ. నాలుగురోజుల నుండి ఫోన్ కొడుతున్నా లైను కలవడంలేదు. ఛీ...ఛీ... వెధవ ఫోను ఎప్పుడూ ఎంగేజ్ అనుకుంటూ మళ్లీ డయల్ చేసాడు. ఈసారి సుబ్బారావు ప్రయత్నం ఫలించి లైను కలిసింది.

"హలో..." అవతలినుంచి తన అభిమాన యాంకర్ తీయగా పలికింది. సుబ్బారావు గుండెల్లో గంటలు మోగాయి. లావాలా పొంగే ఆనందాన్ని అణచుకుని "హలో" అన్నాడు.

"మీ పేరేమిటండీ" అప్పాయమ్మ గొంతులో వీణ మోగింది.

"సుబ్బారావండీ..."

"హలో... సుబ్బారావుగారు ఏం చేస్తుంటారండీ మీరు" అంది యాంకరమ్మ. తన హోదా ఏమిటో చెప్పాడు సుబ్బారావు గర్వంగా. ఆ తరువాత అప్పాయమ్మ అడిగిన పోచుకోలు ప్రశ్నలకి సమాధానం చెప్పి తన మిత్రుడికి జన్మదిన శుభాకాంక్షలు అందజేసాడు. తన అభిమాన యాంకర్ అప్పాయమ్మతో మాట్లాడిన మధుర క్షణాలను మనసులోనే నెమరేసుకుని ఆనంద డోలికల్లో తేలిపోయి ఆ శుభ సందర్భంలోనే మనసులో ఓ శపథం చేసేవాడు జీవితంలో పెళ్లంటూ చేసుకుంటే అప్పాయమ్మలా నవ్వుతూ మాట్లాడే అందమైన అమ్మాయినే చేసుకోవాలని.

★★★

"నువ్వు గజలక్ష్మిని చేసుకుని తీరాలి" ఖంగుమంది సుబ్బారావు తండ్రి గుర్నాథం కంఠం.

"ఆ గున్న ఏనుగుని నేను చేసుకోను" కీచుమన్నాడు సుబ్బారావు.

"పదెకరాల కొబ్బరి తోట వదులుకునే మూర్ఖుడిని నిన్నే చూసాను" కోపంతో రెచ్చిపోయాడు గుర్నాథం.

"కొబ్బరి తోటతో కాపురం చేయడం నాకు చేతకాదు" మొదటిసారిగా తండ్రికి ఎదురు తిరిగాడు సుబ్బారావు.

"తెలివిగా మాట్లాడాననుకోకు. కాళ్లు విరగ్గొట్టయినా నీచేత గజలక్ష్మి మెడలో మూడుముళ్ళు వేయిస్తా" శివతాండవం చేసాడు గుర్నాథం.

"ఛీ..ఛీ.. ఉగ్రవాదులకైనా గుండె కరుగుతుందేమోగానీ నీ గుండె మాత్రం కరగదు" ఏడుపు గొంతుతో అన్నాడు సుబ్బారావు.

"తెలుసుకున్నావుగా ఇంక ఆఫీసుకి దయచేయ్. రేపు సెలవు పెట్టు. మనందరం రేపు గజలక్ష్మిని చూడడానికి వెడుతున్నాం. ఈ పెళ్లిచూపులు కేవలం ఫార్మాల్టీ కోసమే అని గుర్తుంచుకో."

"నా జీవిత భాగస్వామిని ఎన్నుకునే స్వేచ్ఛ కూడా నాకు లేదా?" బావురుమన్నాడు సుబ్బారావు.

"నీకు చదువు చెప్పించి ఇంతవాడిని చేసినందుకు నాకు నీ పెళ్లికి కట్నం అడిగే హక్కు వుంది" పంతంగా అన్నాడు గుర్నాథం.

"అయితే నన్ను కొడుకుగా చూడడంలేదు నువ్వు. కేవలం వ్యాపారం చేసేందుకు నువ్వు చేసిన ప్రొడక్టుగానే చూస్తున్నావన్నమాట నన్ను" కోపంగా అన్నాడు సుబ్బారావు.

"పిల్లకాకీ...జీవితంలో వ్యాపారం కానిదేదీ లేదు."

"నాన్నా! నువ్వెన్ని చెప్పినా నా ఇష్టాలకీ అభిరుచులకీ సరిపోని ఆ గజలక్ష్మిని నేను చేసుకోను."

"నాక్కావాల్సింది కట్నం. నీ బోడి ఇష్టాలతో నాకు సంబంధంలేదు" అన్నాడు గుర్నాథం.

అప్పటివరకూ తండ్రీ కొడుకుల వాగ్వివాదాలకు ప్రేక్షకురాలిలా ఉన్న వర్ధనమ్మ కల్పించుకుంది. భర్తవంక తిరిగి "ఏమిటండీ మీరు? బోడి అభిప్రాయాలుండడానికి వాడేమన్నా రోడ్డుమీద తిరిగే జులాయి వెధవ అనుకున్నారా? పాతికేళ్ళు నిండకుండానే బ్యాంకులో ఉద్యోగం తెచ్చుకున్నాడు నా బంగారు తండ్రి" అంది.

"అలా బుద్ధి చెప్పమ్మా నాన్నకి. ఇందాకటి నుంచీ తెగ రెచ్చిపోతున్నాడు" తల్లి సపోర్టుతో ధైర్యం వచ్చింది సుబ్బారావుకి.

"నీ బంగారు తండ్రి బంగారు కొండలా మారాలంటే పదెకరాల కొబ్బరితోటతో, ఒంటినిండా బంగారంతో గజలక్ష్మి ఈ ఇంటి కోడలై తీరాలి" సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌లా తీర్పు ఇచ్చాడు గుర్నాథం.

"మీరు కాసేపు మాట్లాడకండి అబ్బాయికి నేను నచ్చచెప్తాను" భర్తని విసుక్కుని కొడుకు వంక తిరిగింది వర్ధనమ్మ.

"ఒరే సుబ్బూ తండ్రీ! గజలక్ష్మి పరాయిపిల్లా ఏమన్నానా? స్వయానా మీ మామయ్య కూతురు. అసలు నువ్వంటే ఎంత ప్రేమ అనుకున్నావు దానికి. నీకీ బ్యాంకు ఉద్యోగం ఎలా వచ్చిందో చెప్పగలవా నువ్వు?"

"ఎలా వస్తుంది? కోచింగ్ సెంటర్‌లోచేరి కష్టపడి చదివి బ్యాంకు టెస్టు రాసి సెలెక్టయ్యాను" గర్వంగా అన్నాడు సుబ్బారావు.

వర్ధనమ్మ ముసిముసిగా నవ్వుతూ తల అడ్డంగా ఊపింది.

"అందుకేరా పిచ్చి సన్నాసీ అన్నాను. మనం ఏ పని చేసినా దైవబలం లేనిదే అది కలిసిరాదు. నీకు ఉద్యోగం రావాలని మన గజలక్ష్మి ఎన్ని మొక్కులు మొక్కిందో తెలుసా? ఎందరు దేవుళ్లకి ముడుపులు కట్టిందో తెలుసా? ఆ మొక్కుల ఫలితమే నీకు ఉద్యోగం రావడం. నిన్ను ఇంతగా ప్రేమించే గజలక్ష్మిని చేసుకోవడం నీ ధర్మం"

"అమ్మా! నువ్వేదో నాపక్షాన మాట్లాడతావనుకున్నాను. కానీ నువ్వూ నాన్నలాగే నన్ను ఆ గజలక్ష్మిని చేసుకోమంటున్నావు. అది చిన్నప్పుడే గున్న ఏనుగులా ఉండేది. మాతో ఆడుకునే కిష్టిగాడు దాన్నొకసారి హాఫ్‌మేరే సాఫ్ అన్నాడని వాడిని పట్టుకుని చావచితగ్గొట్టింది. చిన్నప్పుడే అది కొట్టిన దెబ్బకి పాపం వాడి ఎముకలు విరిగి నెలరోజులు బెడ్‌మీద ఉన్నాడు. ఇప్పుడది ఆడ వస్తాదులా తయారై వుంటుంది. అలాంటిదాంతో నేను చేసేది బాక్సింగే...కాపురంకాదు."

వర్ధనమ్మ తేలిగ్గా నవ్వింది.

"ఓరీ నా తండ్రీ! అదా నీ అభ్యంతరం? చిన్నప్పుడు అలా వుంటే ఉందిగానీ ఇప్పుడు బంగారు బొమ్మలా ఉందనుకో. మొన్న మీ పెద్దమామయ్య కూతురి పెళ్లిలో చూసాను."

"వాడితో ఇంక మాటలేంటే... రేపు పెళ్లిచూపులకి తయారవమను వెధవని" కండువా దులుపుకుని లేస్తూ అన్నాడు గుర్నాథం.

★★★

తల్లిదం(డుల బలవంతంమీద ఇష్టం లేకపోయినా గజలక్ష్మిని చూడడానికి వెళ్లాడు సుబ్బారావు. గజలక్ష్మిని చూసిన సుబ్బారావుకి మతిపోయింది. తల్లి చెప్పినట్లు అపరంజిబొమ్మలా ఉంది గజలక్ష్మి.

"మీ ఆవిడతో మాట్లాడుకో. మేమంతా అలా వెళతాం'' అన్నది గజలక్ష్మి తల్లి. మనసులోనే ఎగిరి గంతేసాడు సుబ్బారావు. సిగ్గుతో మెలికలు తిరిగింది గజలక్ష్మి.

"నువ్వింత అందంగా ఉంటావని అసలు ఊహించలేదు. ఎప్పుడో చిన్నప్పుడు చూసాను. కానీ నీ పేరే మరీ నాటుగా ఉంది. ఆ పేరుతో నిన్ను నా (ఫెండ్స్‌కి ఎలా పరిచయం చేయను'' అన్నాడు సుబ్బారావు.


"పేరులో ఏముంది బావా! మన్మధరావు అని పేరు పెట్టుకున్నవాళ్లంతా అందంగా ఉంటున్నారా? ఆనందరావు అన్న పేరు పెట్టుకుని ఎప్పుడూ విచారంలో మునిగిపోయిన వాళ్లు లేరూ. మా (ఫెండు విశాలాక్షి కళ్లు చీమంత ఉంటాయి. అంతెందుకు... సుబ్బారావు అనగానే

తల నెరిసిన ఏ యాభై ఏళ్ళ వాళ్లనో ఊహిస్తాంగానీ నీలా స్మార్ట్‌గా పాతికేళ్ల కు(రాడిని ఊహించగలమా? అయినా నువ్వడిగావు కాబట్టి నీకోసం నా పేరు గజలా అని మార్చుకుంటాను సరేనా'' గుక్క తిప్పుకోకుండా అంది గజలక్ష్మి.

"అబ్బా...టీవీ యాంకర్‌లా ఎంత బడబడా మాట్లాడేసింది'' అనుకున్నాడు సుబ్బారావు.

"చూడు గజాలా! మన జీవితం హాయిగా సాగాలంటే నువ్విలాగే నా అభిమాన యాంకర్ అప్పాయమ్మలా బడబడా మాట్లాడుతూ పకపకా నవ్వుతూ ఉండాలి'' అన్నాడు సుబ్బారావు.

"అలా ఉండగలనుగానీ నేను అలా వుంటే నువ్వే భరించలేవేమో బావా'' అన్నది గజలక్ష్మి.



"భలేదానివే... ఏడ్చే పెళ్లాన్ని భరించడం కష్టమేమోగానీ ఇలా అస్తమానం నవ్వుతూ ఉండే భార్యని ఎందుకు భరించలేనూ...'' ధీమాగా అన్నాడు సుబ్బారావు.

"సరే బావా... నీ సంతోషమే నా సంతోషం'' సుబ్బారావు షరతుకి ఒప్పుకుంటూ అంది. ఓ శుభ ముహూర్తంలో వాళ్లిద్దరికీ పెళ్లి జరిగింది.

***

ఆఫీసునుంచి అలసి సొలసి వచ్చిన భర్తకి తన నవ్వులతో కబుర్లతో సేద తీరుస్తోంది గజలక్ష్మి.

"చూసావా గజాలా! అలా నవ్వుతూ కులుకుతూ ఉండే నీ ముందు ఏ టీవీ యాంకరైనా బలాదూర్'' అన్నాడు సుబ్బారావు. అప్పుడే ఏమైంది అన్నట్లు నవ్వింది గజలక్ష్మి. అలా కొన్నాళ్ళు హాయిగా గడిచింది సుబ్బారావుకి.

***

అనగనగా ఓరోజు హడావుడిగా తయారై ఆఫీసుకి బయలుదేరబోతున్న సుబ్బారావు ఆఖరి క్షణంలో ఆగిపోయి జేబులు తడుముకున్నాడు.

జేబులో రోజూ ఉండే అతి ముఖ్యమైన వస్తువు చేతికి తగలలేదు. ప్యాంటు కున్న జేబులు గాలించాడు. ఎక్కడా దొరకలేదది. అల్మారాలో పెట్టానేమో అని వెతికాడు. కానీ ఆ వస్తువు దొరకలేదెక్కడా. ఆఫీసుకు టైమైపోతోంది. సుబ్బారావుకి బిపి పెరుగుతోంది.

"ఏమిటి బావా వెతుకున్నావు?" నవ్వుతూ వచ్చింది గజలక్ష్మి.

"నా బ్యాంకు తాళం చెవులు కనిపించడంలేదు. నువ్వేమైనా తీసావా?" ఆందోళనగా అడిగాడు.

"భలేవాడివే... నేనెందుకు తీస్తాను బావా" టీవీ యాంకర్‌లా తల అటూ ఇటూ తిప్పుతూ పళ్లన్నీ బయటపెట్టి నవ్వుతూ అంది గజలక్ష్మి.

"మరైతే జేబులో వేసిన తాళాలు ఏమౌతాయి? వాటికేమైనా రెక్కలు మొలుస్తాయా ఎగిరెళ్లడానికి?" కోపంగా అన్నాడు సుబ్బారావు.

"నువ్వు భలే జోకులేస్తావు బావా" టీవీ యాంకర్‌లా తల ఆటూ ఇటూ తిప్పుతూ పళ్లన్నీ బయటపెట్టి నవ్వుతూ అంది గజలక్ష్మి.



## వెనుకబడి..

చింకీ అని పిలిపించుకునే ఇరవై ఒక్క సంవత్సరాల సెలీనాజైట్లీ సెక్సీ తారగా పేరు తెచ్చుకుంది. అయితే తనకి పెర్‌ఫార్మెన్స్ అంటే ఇష్టమని ఏ తరహా పాత్రలిచ్చినా తాను ఆనందంగా నటిస్తానంటోంది. మిస్ ఇండియా-2001, మిస్ యూనివర్స్-2001గా ఎంపికైన సెలీనాజైట్లీ ఎప్పుడూ కంప్యూటర్ సర్ఫింగ్ చేయడం, పుస్తకాలు చదవడం, మ్యూజిక్ వినడం తన హాబీలంటోంది. 'జనాషీన్' చిత్రంతో బాలీవుడ్‌లోకి ఎంటరైన సెలీనాజైట్లీ ఇప్పుడు కెరీర్‌లో వెనుకబడి ఉంది.




ఆ సమయంలో గజలక్ష్మి నవ్వు చూసిన సుబ్బారావుకి చిర్రెత్తుకొచ్చింది.

"ముందా నవ్వు ఆపు. నన్నేడిపిస్తావా ఇప్పుడు నీ నవ్వుతో" కోపం, బాధ కలగలిసి జీరబోయిన గొంతుతో అన్నాడు సుబ్బారావు.

అతడిని ఆ స్థితిలో చూసిన గజలక్ష్మికి బోలెడు జాలేసింది. పరుపు కింద దాచిన తాళాలు అతడు చూడకుండా తీసి అప్పుడే దొరికినట్లుగా అతడికి చూపిస్తూ "ఇవేనా బావా... ఇక్కడ వుంచుకుని అంతా వెతికావు" అంది.

'ఇక్కడే ఉన్నాయా? ఇంతసేపూ కనబడలేదేమిటి?' అనుకుని తేలిగ్గా ఊపిరి పీల్చుకుని గజాలా చేతిలో తాళాలు లాక్కున్నట్లుగా తీసుకుని ఆఫీ సుకు పరుగెత్తాడు సుబ్బారావు. 'నవ్వు అన్నివేళలా హాయిగా అనిపించదు అని నీకర్థమైందా బావా?' అనుకుంది గజలక్ష్మి తనలో తను నవ్వుకుంటూ.

★★★

అనగనగా ఇంకొక రోజు... సుబ్బారావు ఫ్రెండు సత్తిబాబు వచ్చాడు.

ఇద్దరికీ కాఫీలు తెచ్చింది గజలక్ష్మి.

"నా భార్య గజాలా" తన భార్యని ఫ్రెండుకి పరిచయం చేసాడు.

"నమస్తే అండీ" అన్నాడు సత్తిబాబు.

"హాలో మీ పేరేమిటండీ" విరబోసుకున్న జుట్టుని ఓ చేత్తో స్టైల్‌గా వెనక్కి తోస్తూ తల అడ్డదిడ్డంగా ఊపుతూ అడిగింది గజలక్ష్మి.

"నా పేరు సత్తిబాబండీ" అన్నాడు సత్తిబాబు.

"హి..హి..హి.. సత్తిబాబుగారూ! మీరేం చేస్తుంటారు" అంది గజాలా.

గజాలా ధోరణికి విచిత్రంగా చూస్తూ "నేను కూడా బ్యాంకులో పని చేస్తా నండీ" అన్నాడు సత్తిబాబు.

"వావ్... మీరు భలే లక్కీగా మంచి జాబ్ కొట్టేసారండీ. మరి మీ హాబీస్ ఏమిటండీ" అంది గజాలా పళ్లన్నీ బయటపెట్టి తలాడిస్తూ.

గజాలా అతి ధోరణికి భయమేసినట్లు గబుక్కున లేచి "వస్తానురా సుబ్బా రావు... మళ్లీ కలుద్దాం" అంటూ ఒక్క గెంతులో గుమ్మం దాటాడు సత్తిబాబు.

"ఏమిటిది గజాలా! ఆ వెర్రి నవ్వేంటి? ఆ వచ్చిన సత్తిబాబెవడో నీకు పరి చయం కూడా లేదే. కానీ వాడితో అంత చనువుగా మాట్లాడావేంటి?" సుబ్బా రావు అన్నాడు అయోమయంగా.

"టీవీ యాంకర్ అప్పాయమ్మలా ఉండమని నువ్వేగా బావా అన్నావు. టీవీ యాంకర్లు మాట్లాడే ప్రేక్షకులతో వాళ్లకి పరిచయం లేకపోయినా అతి చనువు తీసుకుని మాట్లాడరా... నేను వాళ్లని ఇమిటేట్ చేసాను అంతే" అన్నది గజలా నవ్వుతూ. తిక్కరేగింది సుబ్బారావుకి.

"జరిగింది సంఘటనలు చాలు. ఇంకేమీ జరగనక్కర్లేదు నాకు బుద్ధి రావ డానికి. ముందా వెర్రి నవ్వు ఆపి నువ్వు నువ్వులా ఉండు తల్లీ" అన్నాడు సుబ్బారావు రెండు చేతులూ జోడించి. తన భర్తకి క్లాసు తీసుకోవాల్సిన సమయం వచ్చిందని అర్థమైంది గజలక్ష్మికి.

"చూడు బావా! మనం ఏ సినిమానో, టీవీనో చూసినప్పుడు ఆయా నటీ నటుల పట్ల ఆకర్షణకి లోనయి వారిని అభిమానించడం మొదలుపెడతాం. అది ఎవరికైనా సహజమే. కానీ ఆ అభిమానం ముదిరి పిచ్చిగా మారితేనే కష్టం. తన అభిమాన నటినో లేదా నటుడినో అనుకరిస్తూ మాట్లాడడం, వాళ్ళు నటించిన సినిమాలను ఏ పదిసార్లో చూసి మన విలువైన సమయాన్ని నష్టపోవడం, ఆ నటీనటుల పట్ల మనం చూపించే అభిమానమవుతుందా? తన అభిమాన హీరో సినిమా రిలీజైన మొదటి రోజే చూడాలని వెళ్లి సినిమా హాలు దగ్గర జరి గిన తొక్కిసలాటలో ప్రాణాలు పోగొట్టుకున్న వారిని ఏమనాలి? అంతకన్నా ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఉన్నత స్థాయికి చేరిన ఆ హీరోల జీవితాన్ని ఆద ర్శంగా తీసుకుని మనమూ ఆ స్థాయికి చేరుకోవడానికి ప్రయత్నించడం నిజ మైన అభిమానం చూపించడం కాదా బావా? ఆలోచించు" గజలక్ష్మి తీసు కున్న క్లాసుకి సుబ్బారావుకి పట్టిన పిచ్చి వదిలి అభిమానం మొదలైంది.

★